

# పుస్తకం పిలిచింది..!

హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త

నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో కొలువు దీరిన హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శన ఆదివారం సందర్శకులతో పోటెత్తింది. సెలవు రోజు కావడంతో పుస్తక ప్రియులు పెద్దఎత్తున తరలివచ్చారు. యువత, విద్యార్థులు, పిల్లలతో స్టాళ్లు కిటకిటలాడాయి. ముఖ్యంగా చిన్నారులు తమ కిష్టమైన ఆంగ్ల కథలు, క్లాసిక్స్ పుస్తకాలను విరివిగా కొనుగోలు చేశారు. ఒకవైపు పుస్తక ఆవి ష్కరణలు, మరోవైపు సాంస్కృతికకార్యక్రమాలు, పుస్తక సమీక్షలు,అమ్మకాలతో సందడి నెలకొంది. పుస్తక ప్రదర్శన కేవలం పుస్తకాల అమ్మకాలకు మాత్రమే పరిమితం కాకుండా రచయితలను, పాఠకులను ఒకచోట చేర్చే వేదికగా మారింది. ప్రదర్శన ప్రారంభమై రెండు రోజులైంది. దీంతో పుస్తక ప్రియుల నుంచి అనూహ్య స్పందన కనిపి స్తోందని నిర్వాహకులు సంతృప్తి వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరం పుస్తక పఠనంతో ప్రారం భం కావాలనే ఆకాంక్షతో ఎక్కువ మంది తమకు నచ్చిన పుస్తకాలను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. సాధారణంగా వయోధికులే ఎక్కువగా పుస్తకాల పట్ల ఆసక్తి, అభిరుచి కలిగి ఉంటారనే అభిప్రాయాన్ని పటాపంచలు చేస్తూ యువత పెద్దసంఖ్యలో కనిపించడం గమనార్హం. చరిత్ర, సామాజిక, ఆర్థిక అంశాలపై ప్రచురిం చిన గ్రంథాలు, వ్యక్తిత్వ వికాసం, ఇలా అనేక రకాల పుస్తకాలు పుస్తక ప్రియులకు అందుబాటు లో ఉనాన నయి. ఏ ఏ స్టాల్‌లో ఏఏ పుస్తకాలు ఉన్నాయో తెలుసుకొని తమకు ఇష్టమైన వాటిని కొనుగోలు చేశారు.



### బుక్‌ఫెయిర్‌ను సందర్శించిన పబ్లికేషన్స్ డివిజన్ ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ భూపేంద్ర కైంతోలా

హైదరాబాద్,డిసెంబరు 21 ప్రభాతవార్త :

భారత ప్రభుత్వ సమాచార,ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన పబ్లికేషన్స్ డివిజన్ ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ భూపేంద్ర కైంతోలా ఆదివారం ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న 38వ నేష నల్ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను సందర్శిం చారు. ఈ పర్యటనలో భాగంగా శ్రీ కైంతోలా పబ్లికేషన్స్ డివిజన్ ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలించారు. ఇతర స్టాల్స్‌లను సందర్శించి వివిధ పుస్తకాలను ఆయన ఆసక్తిగా తిలకిం చారు. అనంతరం పుస్తక ప్రియులు, విద్యార్థులు, ఇతర స్టాల్ నిర్వాహకులతో ముచ్చటించారు. ఈ ఏడాది పుస్తక ప్రదర్శనపై వారి స్పందనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కైంతోలా మాట్లాడుతూ, పుస్తక ప్రదర్శనకు వచ్చిన సంద ర్శకుల ఉత్సాహాన్ని చూసి హర్షం వ్యక్తంచేశారు. ముద్రిత పుస్తకాలకు ఉన్న ఆదరణ ఏమాత్రం తగ్గలేదనడానికి ఇదే నిదర్శనమని ఆయన పేర్కొ న్నారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఈనెల 29 వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుందని, పుస్తక ప్రియులందరూ పబ్లికేషన్స్ డివిజన్ స్టాల్‌ను సందర్శించి తమకు నచ్చిన పుస్తకాలను కొనుగోలు చేయవచ్చని సూచించారు.







మాట్లాడుతున్న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

## ఆకట్టుకున్న జై తెలంగాణ పాట నృత్య ప్రదర్శన

**ముషీరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** లోయర్ ట్యాంక్‌బండ్ లోని ఎన్టీఆర్ స్టేడియంలో కొనసాగుతున్న 38వ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో మూడవ రోజు ఆదివారం నిర్వహించిన పలు కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకర్షించాయి. ప్రజాకవి అందెశ్రీ రచించిన జై తెలంగాణ పాటపై శ్రీకీర్తి నృత్య అకాడమీ,త్రైలోక్య ఆర్ట్స్ అసోసియేషన్, ఇందిరా పరాశరం బృందం శిష్యులు అనిశెట్టి రజిత వేదకపై మొదటి సెషన్‌లో ప్రదర్శించిన నృత్య ప్రదర్శన బుక్ ఫెయిర్ సందర్శకులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కల్లెక్టర్ హనుమంతురావు నృత్య కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బుక్‌ఫెయిర్ అధ్యక్షులు యాకూబ్, ప్రధాన కార్యదర్శి ఆర్.వాసు కళాకారులు పాల్గొన్నారు. అనంతరం ఇదే వేదికపై రెండవ సెషన్‌గా క్వియర్ అనుభవాలు–సాహిత్య సృజన కార్యక్రమం, మూడవ సెషన్‌లో పుస్తక స్ఫూర్తి నిర్వహించారు.

## పవిత్ర భగవద్గీతా సారాన్ని అందరూ తెలుసుకోవాలి

చాంద్రాయణగుట్ట, డిసెంబరు 21 ప్రభాతవార్త :

పవిత్ర భగవద్గీతా సారాన్ని ప్రతీ ఒక్కరూ తెలుసుకొని జీవితంలో ఆచరించాలని హరేకృష్ణ ఇస్కాన్ సంస్థల అధికారులు శ్రీమాన్ శ్రీనివాస్‌దాస్ ప్రభూజీ, శ్రీమాన్ స్మితా చైతన్యదాస్ ప్రభూజీలు ఉద్బోదించారు. ఆదివారం ఉప్పుగూడ శ్రీ మంగళముఖి హనుమాన్ దేవాలయంలో సంస్కార్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత భగవద్గీతా తరగతులను వారు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. మహాభారత యుద్ధం సమయంలో సాక్షాత్ శ్రీకృష్ణ భగవానుడు అర్జునునికి ఉపదేశించిన భగవద్గీతను నిత్యం పఠించాలని తెలిపారు. సుమారు వంద మంది విద్యార్థులకు మొదటి అధ్యాయంలోని శ్లోకాలను నేర్పించి వాటి తాత్పర్యాలను వివరించారు. భక్తులకు, విద్యార్థులకు ప్రసాదాన్ని అందజేశారు. సంస్కార్ సేవా ఫౌండేషన్ చైర్మన్ ఆకుల శ్రీరాములు ప్రభూజీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వాధ్యాయ పరివారం శ్రీమాన్ గణపతి రవికుమార్, గిరిజ, ఆలయ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### బిసిలకు రిజర్వేషన్‌లు కల్పించిన తరువాతే
## ఎన్నికలు జరపాలి : ఎర్ర సత్యనారాయణ

**సైఫాబాద్, డిసెంబరు 21 ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన గ్రామ పంచా యతీ ఎన్నికల్లో బిసిలు సాధించిన విజయాలను చూసి ప్రభుత్వం కళ్ళు తెరుచుకుని ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్య నారాయణ డిమాండ్ చేశారు. బిసిల రిజర్వేషన్‌లకు అడ్డుపడుతున్న బిజెపికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిసిలు డిపాజిట్ దక్కనీయకుండా చేశారని, అలాగే గ్రామ పంచాయితీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారని ఆయన చెప్పారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎర్ర సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలను మత్తులో ముంచి ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికలు జరిపి బిసిలకు రిజర్వేషన్‌లు దక్కనీయకుండా చేద్దామని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని ఆరోపించారు. పరిస్థితి ఇలాగే కొనసాగిస్తే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో కనుమరుగవుతుందని హెచ్చరించారు. 42 శాతం రిజర్వేషన్‌లు విదా య,ఉద్యోగ, రాజకీయ రంగాలలో అమలుచేయాలని, అప్పటివరకు విద్యా సంస్థ లకు అడ్మిషన్‌లు, ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఇవ్వరాదని డిమాండ్ చేశారు. బిసిల డిమాండ్ల సాధన కోసం ఈ నెల 27న సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం కొనసాగుతుందని, సమావేశంలో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో బిసి నేతలు నాగుల శ్రీనివాస్‌యాదవ్, సతీష్, బోయ గోపి, అరుణ్, బాలకృష్ణ, పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం
### ఎమ్మెల్యే వివేకానంద

**జీడిమెట్ల, డిసెంబరు 21, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. ఆదివారం 125 గాజులరామారం డివిజన్ గాజుల రామారం గ్రామంలో దాదాపు రూ. 47 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్ పనులకు బీఆర్ఎస్ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మౌలిక సదుపాయాల అభివృద్ధే ప్రభుత్వ ప్రాధాన్యత అని, ముఖ్యంగా బస్తీలు, కాలనీల్లో రహదారుల అభివృద్ధి ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన జీవనం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నామని, రాబోయే రోజుల్లో గాజులరామారం డివిజన్‌ను మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, ఇమ్రాన్ బేగ్, మూసా ఖాన్, బోయిని మహేష్, చెట్ల వెంకటేష్, సుంకరి చందు, గోవర్ధన్ రెడ్డి, నాగేష్, దూలప్ప, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, రాములు గౌడ్, హమీద్, ప్రసాద్, జునైద్, శ్రవణ్, గౌస్, అఖిల్, విజయ్ కుమార్, కాలనీ వాసులు శ్రీశైలం, విజయ్ కుమార్, జ్ఞానేశ్వర్, కిరణ్, జగన్, వెంకటస్వామి, రవి, కృష్ణ, గిరి, జీతయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీఅయ్యప్పస్వామి పడిపూజ

**సైఫాబాద్, డిసెంబరు 21 ప్రభాతవార్త:**

నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్ కళా శాలలో ఆదివారం శ్రీఅయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమం వేలాది మంది భక్తుల సమక్షంలో భక్తి శ్రద్ధలతో కన్నుల పండువగా జరిగింది. కే ంద్ర బోగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆధ్వర్యం లో ఈ పవిత్ర ఆధ్యాత్మిక కార్యక్రమం వేద మం త్రోచ్చారణల మధ్య స్వామికి ప్రత్యేక పూజలు, హారతులు, భక్తిగీతాలు, భజనలు నిర్వహించగా భక్తులంతా స్వామి నామస్మరణతో పరవశించి పోయారు. వేలాది మంది భక్తులు వచ్చి అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. పూజాప్రాంగణమంతా దీపాల వెలుగు లో భక్తి భావాలతో మారుమ్రోగింది. ఈ సంద రంగా అయ్యప ్పస్వామి కృపతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కిషన్‌రెడ్డి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వారణాసి శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి వారి ప్రధాన అర్చకులు శ్రీకాంత్‌మిశ్రా ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ .రామచంద్రరావు, ప్రధాన కార్యదర్శి గౌతంరావు, వేముల అశోక్, పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, సి.కృష్ణ యాదవ్, ఎమ్మెల్యేలు పైడి రాకేష్‌రెడ్డి, పాల ్వయి హరీష్, రామారావు, పాయల్‌శంకర్, ఎమ్మెల్సీలు అంజీరెడ్డి మల్క కొమురయ్య, ఏవిఎన్‌రెడ్డి, బిజెపి నాయకుడు బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా వేలాది మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది.



శ్రీకాంత్‌మిశ్రాకు మెమొంటో అందజేస్తున ్న జి.కిషన్‌రెడ్డి దంపతులు



# హైదరాబాద్ వార్త

# ఉత్తుత్తి గ్యాసేనా?

### కొంత మందికే రూ.500 వంట గ్యాస్.. అర్హత సాధించినా కొందరికే పరిమితం



హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త

అంబర్‌పేటకు చెందిన గృహిణి ప్రజా పాలన లో భాగంగా గృహజ్యోతి, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇలా ఇతరత్రా పథకాల వర్తింపునకు దరఖాస్తు చేసుకున్నారు. ఆమె అర్హత సాధించడంతో గృహ జ్యోతి కింద విద్యుత్ జీరో బిల్లు వర్తించింది. కానీ.. రూ.500 వంట గ్యాస్ సబ్సిడీ మాత్రం వర్తించలేదు. ఎల్పీజీ గ్యాస్‌కనెక్షన్ ఆమె భర్త పేరు పై ఉండటంతో ఈ పథకం వర్తించదని ప్రచారం జరగడంతో కలెక్టరేట్‌లోని మీ సేవ కేంద్రానికి వెళ్లి తన పేరుపై మార్పు చేసుకుంది. అయినా.. ఆమెకు ఇప్పటి వరకు రూ.500 గ్యాస్ పథకం వర్తించని పరిస్థితి నెలకొంది. అయితే.. దీనిపై గ్యాస్ ఏజెన్సీలతోపాటు పౌరసర ఫరాల అధికారులకు సైతం స్పష్టత లేకపోవడం గమనార్హం.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండేళ్ల కాలం గడిచింది. కానీ అర్హులందరికీ రూ.500కు వంట గ్యాస్ అందని ద్రాక్షగా మారింది. ఆరు గ్యారంటీ ల్లో భాగంగా సిలిండర్‌పై సబ్సిడీ అందిస్తున్నా మెజార్టీ బీపీఎల్ కుటుంబాలకు వర్తించడం లేదు. బీపీఎల్ కింద ఒకే కుటుంబం గృహజ్యోతి పథకా నికి అర్హత సాధించినా మహాలక్షి ్మ పథకానికి మాత్రం అర్హత సాధించకపోవడం విస్మయానికి గురి చేస్తోంది. దీంతో పూర్తి స్థాయి బహిరంగ మార్కెట్ ధర చెల్లించి వంట గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేయక తప్పడంలేదు. లోక్‌సభ ఎన్ని కల ముందు గ్యాస్ సబ్సిడీ వర్తింపు అమలు ప్రారంభమైంది. ప్రజాపాలనలో స్వీకరించిన దర ఖాస్తుల ఆధారంగా బీపీఎల్ కుటుంబాలను గుర్తిం చారు. మిగతా పథకాల మాదిరిగా మహాలక్ష్మి పథ కానికి తెల్లరేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకు న్నారు. కానీ పథకం కొందరికే వర్తించడంతో పేద కుటుంబాలు నిరాశలో ఉన్నాయి.

నగర పరిధిలో వంటగ్యాస్ కనెక్షన్లు సుమారు 31.18 లక్షలు ఉండగా అందులో కేవలం ఒక శాతం కనెక్షన్‌దారులకు మాత్రమే రూ.500 సబ్సిడీ వంటగ్యాస్ వర్తిస్తోంది. సుమారు 24.74 లక్షల కుటుంబాలు మహాలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకున్నట్లు అధికార గణాం కాలు స్పష్టం చేస్తున్నాయి. అందులో సుమారు 19.01 లక్షల కుటుంబాలు మాత్రమే తెల్లరేషన్ కార్డులు కలిగి ఉన్నాయి. అయితే..సబ్సిడీగ్యాస్ మాత్రం మూడు లక్షలలోపు కనెక్షన్‌దారులు మాత్రమే ఎంపికైనట్లు పౌర సరఫరాల శాఖ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. మిగతా సుమారు 16 లక్షల కనెక్షన్ దారులు అర్హులుగా ఉన్నా సబ్సిడీ వర్తింపు మాత్రం అందని ద్రాక్షగా మారింది. నగరపరిధిలో సుమారు 52,65,129 గృహ విద్యుత్ కనెక్షన్లు ఉండగా.. ఇందులో ప్రజా పాలనలో గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్‌కోసం 24 లక్షల కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నాయి. అందులో 11 లక్షల కటుంబాలు జీరో బిల్లుకు అర్హత సాధించాయి. మిగతా కుటుంబాలు వివిధ కారణాలతో తిరస్కరణకు గురయ్యాయి. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వంట గ్యాస్ సబ్సిడీ మాత్రం వినియోగదారులకు బ్యాంక్ ఖాతాలో నగదు బదిలీ కింద రూ. 40.71 జమ అవుతోంది. కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధరతో నిమిత్తం లేకుండా వినియోగ దారు బ్యాంక్ ఖాతాలో పరిమితంగా నగదు జమ చేస్తోంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్ ప్రకారం 14.2 కేజీల డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్ ధర రూ.905 పలుకుతోంది. గృహ వినియోగ దారులందరూ సిలిండర్ ధరను పూర్తిగా చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం చమురు సంస్థల ద్వారా సబ్సిడిని నగదు బదిలీ కింద వినియోగదారుల ఖాతాలో జమ చేస్తోంది.



మ్యూజియంలోని కళాఖండాలను తిలకిస్తున్న భారత ఎన్నికల ప్రధాన అధికారి

## సాలార్‌జంగ్ మ్యూజియంను సందర్శించిన భారత ఎన్నికల ప్రధాన అధికారి

**చార్మినార్, డిసెంబరు 21 ప్రభాతవార్త :** భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కుటుంబ సభ్యులు ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్ పాతబస్తీ నయాపూల్‌లోని సాలార్‌జంగ్ మ్యూజియంను సందర్శించారు. భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్‌కు సాలార్‌జంగ్ మ్యూజి యం అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. సాలార్‌జంగ్ మ్యూజియంలోని ఫౌండర్స్ గ్యాలరీ, ఏనుగు దంతాల గ్యాలరీ, రెబెక్కా గ్యాలరీ, రాయి గ్యాలరీ, వెస్ట్రన్ బ్లాకులోని పెయింటింగ్ గ్యాలరీ, గ్లాస్ గ్యాలరీ, గడియారాల గ్యాలరీ, పోర్చు గ్యాలరీతో పాటు పలు గ్యాలరీలను భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్‌కుమార్ సందర్శించారు. సాలార్‌జంగ్ మ్యూజియంలోని అద్భుతమైన కళాఖండాలను ఆయన ఎంతో ఆసక్తితో తిలకించారు. మ్యూజియం అధికారులు ఆయనకు సాలార్‌జంగ్ మ్యూజియం లోని కళాఖండాల విశిష్టత గురించి విపులంగా వివరించారు. గంటల పది నిమిషాలు పాటు భారత ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ సాలార్‌జంగ్ మ్యూజియంలో గడిపారు. రెండు గంటల సమయంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఫలక్‌నుమా ప్యాలెస్‌కు వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సర్కిల్ తొమ్మిది డిఎంసి సరిత, బహదూర్‌పుర మండలం తహసీల్దార్ బాల శంకర్, సాలార్‌జంగ్ మ్యూజియం కీపర్ డాక్టర్ నాయక్, సీనియర్ గైడ్ లెక్చరర్ రమణి పాల్గొన్నారు. కాగా మీర్‌చౌక్ ఏసిపి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో మీర్‌చౌక్ పోలీసులు సాలార్‌జంగ్ మ్యూజియం పరిసర ప్రాంతాలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## గంగపుత్రుల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

**కంటోన్మెంట్, డిసెంబరు 21 ప్రభాతవార్త:** గంగపుత్రుల సంఘం అభ్యున్నతికి, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మారేడ్‌పల్లి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు అశోక్,కార్యదర్శి కనకయ్యలతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కార్తీక్ పటేల్‌కు నియామకపత్రం అందచేస్తున్న ఆర్.కృష్ణయ్య

## జాతీయ బిసి యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కార్తీక్‌పటేల్

**ముషీరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** జాతీయ బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షునిగా పి.కార్తీక్‌పటేల్ నియమితులయ్యారు. ఈమేరకు విద్యానగర్‌లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో, జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య చేతుల మీదగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కార్తీక్ పటేల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో కృష్ణయ్యగారి ఆదేశాల మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీలపల్లి అంజి, తనకు రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షునిగా అవకాశం ఇవ్వటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తనకు ఈ అవకాశం ఇచ్చేందుకు సహకరించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ అరుణ్‌కుమార్‌కు, ఇతర నాయకులు గవ్వల భరత్‌కుమార్, కంచిగారి ప్రవీణ్‌కుమార్, నీల వెంకటేష్ మరియు ఇతర బీసీ మిత్రులందరికీ పేరు పేరున ధన్యవాదములు తెలియచేస్తున్నానని అన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లోనూ రాణించాలి
### అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడుకిరణ్

**కంటోన్మెంట్, డిసెంబరు 21 ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అంతర్జాతీయ మాజీ వాలీబాల్ నక్రీడాకా రుడు జి.ఆర్.కిరణ్, బేస్ బాల్ క్రీడాకారుడు అరవిందలు తెలిపారు. ఆదివారం బోయిన్‌పల్లిలోని మానసిక వికలాంగులనక్రీడా మైదానంలో నిర్వహించిన సాయి మెడల్ హైస్కూల్ స్పోర్ట్స్‌డే వేడుకలకు వారు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగించారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీర దారుఢ్యం పెంపొందుతుందన్నారు. క్రీడలతో పేరు ప్రఖ్యాతలు, సమాజంలో మంచి గౌరవం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సాయి మోడల్ హై స్కూల్ వైస్ ప్రెసిడెంట్ అనురాధ రెడ్డి, కార్యదర్శి విజయారెడ్డి, కోశాధికారి సునైనా రెడ్డి, పియిటీలు రాజు కుమార్ యాదవ్, మనోజ్, జగన్నాథ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండెక్కిన కోడిగుడ్డు..!

### రికార్డు స్థాయికి చేరిన ధరలు
### రిటైల్ మార్కెట్లో ఒక్కో గుడ్డు ధర రూ.8

హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త

సామాన్యుడి పౌష్టికాహారమైన కోడిగుడ్డు ధర లకు రెక్కలొచ్చాయి. గతంలో ఎన్నడూ లేనివిధం గా ధరలు రికార్డు స్థాయికి చేరడంతో వినియోగ దారులు బెంబేలెత్తుతున్నారు. కొద్ది నెలల క్రితం రిటైల్ మార్కెట్లో రూ.5 నుంచి రూ. 6 వరకు పలికిన ఒక్కో గుడ్డు ధర, ప్రస్తుతం రూ.8కి చేరింది. హోల్‌సేల్ మార్కెట్లోనే గుడ్డు ధర రూ. 7.30 పైగా పలుకుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. కొద్ది రోజుల క్రితం వరకు 30 గుడ్లు ఉన్న ట్రే ధర రూ.160 నుంచి రూ.170 మధ్య ఉండగా, ఇప్పుడు హోల్‌సేల్‌లోనే రూ. 210 నుంచి రూ.220కి పెరిగింది. మరోవైపు, నాటు కోడిగుడ్డు ధర ఒక్కొక్కటి రూ.15 వరకు విక్రయిస్తున్నారు. డిమాండ్‌కు తగిన ఉత్పత్తి లేక పోవడమే ఈ ఆకస్మిక పెరుగుదలకు ప్రధాన కార ణంగా పౌల్ట్రీ పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. గతంలో తెలుగు రాష్ట్రాల్లో రోజుకు సుమారు 8 కోట్ల గుడ్ల ఉత్పత్తి జరిగేది. అయితే, కోళ్లకు అవసరమైన దాణా, మక్కలు, చేపపొట్టు వంటి ముడిసరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో చాలా మంది రైతులు ఫారాల నిర్వహణను నిలి పివేశారు. దీంతో గుడ్ల ఉత్పత్తి గణనీయంగా పడి పోయింది. "ప్రస్తుతం హోల్‌సేల్‌లో రూ.7.30, రిటైల్‌లో రూ.8 పలుకుతున్న ధర పౌల్ట్రీ చరిత్ర లోనే ఆల్ టైమ్ గరిష్ఠం. మరో రెండు నెలల పాటు ఇదే ధర కొనసాగే అవకాశం ఉంది" అని కోడిగుడ్ల వ్యాపారి ఒకరు తెలిపారు. ఉత్పత్తి సాధారణ స్థాయికి వచ్చే వరకు ధరలు తగ్గే అవకాశం లేదని నిపుణులు అంచనా వేస్తున్నారు.





రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు, కార్పొరేటర్ తదితరులు

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

**కంటోన్మెంట్, డిసెంబరు 21 ప్రభాతవార్త:** ప్రజల ఇబ్బందులను తొల గించేందుకు మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నామని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. సనత్ నగర్ నియోజకవర్గంలోని మోండా డివిజన్‌లో రూ.95.60లక్షల వ్యయం తో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణం పనులను సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్, మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపికతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ నియోజకవర్గం లోని రోడ్లు, డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామ న్నారు. కార్యక్రమంలో డిసి డాకునాయక్, ఈఈ సుబ్రమణ్యం, జమండలి జీఎం వినోద్, మాజీ కార్పొరేటర్ ఆకులరూప, బిఆర్ఎస్‌నాయకులు ఆకుల హరిక్రిష్ణ, తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికి పాదయాత్ర : ఆదం సంతోష్



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఆదం సంతోష్‌కుమార్

**అడ్డగుట్ట, డిసెంబరు 21 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ అసెంబ్లీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి పాదయాత్ర నిర్వ హిస్తున్నామని కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్‌కుమార్ తెలిపారు. ఆది వారం అడ్డగుట్ట డివిజన్‌లో నిర్వహించిన పాదయాత్రకు అనూహ్యస్పందన లభించింది. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సమస్యలు ఆయనకు విన్నవించుకున్నారు. అదేవిధంగా అడ్డగుట్టలో నిర్మిస్తున్న మల్టీపర్‌పస్ ఫంక్షన్‌హాల్ నిర్మాణం పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంట రాజుసాగర్, శివ, వై.కొమురమ్మ, జలెందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభకనబర్చాలి

### ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్, డిసెంబరు 21 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గా నికి చెందిన క్రీడాకారులు ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. ఆదివారం సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్‌లో నిర్వహించిన 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను ఆయన ప్రారం భించారు. క్రీడా మైదానంలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.

## ధ్యానంతో మానసిక వత్తిడి దూరం

### తెలంగాణ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ మాజీసభ్యులు గోవర్ధన్‌రెడ్డి



మెడిటేషన్ లో పాల్గొన్న ఈషా సెంటర్ సభ్యులు

**ముషీరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ నిత్యం ఏడు నిమిషాలు ధ్యానంచేస్తే మానసిక వత్తిడి దూరమై, ప్రశాంతత కలుగుతుం దని తెలంగాణ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ మాజీ సభ్యులు పులిగారి గోవర్ధన్‌రెడ్డి సూచించారు. ఆదివారం ప్రపంచ మెడిటేషన్ డే సందర్భంగా కవాడిగూడలోని ఇంగ్లీష్ యూనియన్ హైస్కూల్‌లో ఈషా సెంటర్ సభ్యు లతో కలసి ధ్యానం నిర్వహించి, సద్గురు బోధించిన సూచనలను పాటిం చారు. ఈ సందర్భంగా కాజీపేట నుంచి హైదరాబాద్ వరకు మిరాకిల్ ఆఫ్ మైండ్ ఉద్యమంలో భాగంగా ధ్యానంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పాదయాత్ర చేసిన నలుగురిని ఆయన శాలివాలతో సత్కరించి, పూల మొక్కలు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్స్‌పాల్ పి.స్వర్ణలత, ఉపాధ్యాయులు, ఈషా సెంటర్ సభ్యులు పాల్గొన్నారు.
ఫొటోరైటప్: ఆహ్వాన పత్రికలు ఆవిష్కరిస్తున్న తెలంగాణ స్థానిక మాజీ ప్రజాప్రతినిధుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేడిశంకర్

## ఆత్మీయ సమ్మేళనానికి సర్పంచులు తరలిరావాలి

### మాజీ ప్రజాప్రతినిధుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడి శంకర్

**ముషీరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 2వ తేదీ యాదగిరిగుట్టలో నూతన సర్పంచులతో జరగబోయే రాష్ట్ర స్థాయి ఆత్మీయ సమ్మేళనంకు రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులంతా తరలిరావాలని తెలంగాణ స్థానిక మాజీ ప్రజాప్రతినిధుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేడి శంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం ముషీరాబాద్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మూడు విడతలలో జరిగిన సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన నూతన సర్పంచ్‌లందరినీ ఫిబ్రవరి 2న యాదగిరిగుట్టలో ఎ.ఎస్.ఆర్.వృక్షం ఇన్‌ఫ్రా డెవలపర్స్ ఛైర్మన్, మహిళా విభాగం గౌరవ అధ్యక్షులు ఆవుల నాగలక్ష్మి సైదేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించాలని నిర్ణయించినట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు అభినందనలు తెలియచేస్తున్నామని, సర్పంచులంతా ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి, చైతన్యయుతంగా గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 2న జరిగే ఆత్మీయ సమ్మేళనంలో గ్రామీణ అభివృద్ధిలో సర్పంచుల పాత్ర, విధులు, బాధ్యతలు తదితర అంశాలపై సదస్సు ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు సమ్మేళనంలో పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఎస్ఆర్ వృక్షం ఇన్‌ఫ్రా డెవలపర్ ఛైర్మన్ ఆవుల సైదేశ్వర్‌రావు, వజినేపల్లి సర్పంచ్ కొండ పల్లి సుందర్‌రావు, నర్సింహాపురం సర్పంచ్ వేమూరి సత్యనారాయణ, ఉపసర్పంచ్ రామ్‌శెట్టి హరీష్, జిల్లపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 131 కేసులు పరిష్కారం

### ఏసిపి సుదర్శన్

**గోషామహల్, డిసెంబరు 21ప్రభాతవార్త:** గోషామహల్, కుల్సుంపురా సబ్ డివిజనల్ పరిధిలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 131 కేసులను 16వ ఏసిజెఎం మెజిస్ట్రేట్ జి.ప్రభాకర్ పర్యవేక్షణలో పరిష్కరించడం జరిగిందని గోషామహల్ సబ్ డివిజనల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్.సుదర్శన్ తెలిపారు. గోషామహల్ సబ్ డివిజనల్‌లోని మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 53 కేసులు,గోషామహల్ పోలీస్ స్టేషన్‌పరిధిలో 32 కేసులు, కుల్సుంపురా సబ్ డివిజనల్ పరిధిలోని కుల్సుంపురా పోలీస్‌స్టేషన్ పరిధిలో 6కేసులు,గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ 22 కేసులు,టప్పాచబుత్రా పోలీస్‌స్టేషన్ పరిధిలో 18 కేసులు ఉండగా లోక్ అదాలత్‌లో 131 కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రేమలత,ఎస్ఐ లక్ష్మయ్య,ఆయా పోలీస్ స్టేషన్ల పోలీసు సిబ్బంది ఉన్నారు.

# వినియోగదారుల నమ్మకమే బ్యాంక్ పురోగాభివృద్ధికి పునాది

### సెంట్రల్ బ్యాంక్ జోనల్ హెడ్ ధారాసింగ్ నాయక్

హైదరాబాద్, డిసెంబరు 21 ప్రభాతవార్త

వినియోగదారుల నమ్మకమే బ్యాంక్ పురోగాభివృద్ధికి పునాదిఅని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ హెడ్ కె.ధారాసింగ్‌నాయక్ అన్నారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జోన్ ఆధ్వర్యంలో బ్యాంక్ 115వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు కోఠిలో ఘనంగా జరిగాయి. జోనల్ హెడ్ కె.ధారాసింగ్‌నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా హాజరైన బ్యాంక్ రిటైర్డ్ ఎండి, సిఈఓ ఎం.వి.రావు మాట్లాడుతూ 1911లో సర్ సోరాబ్జీ పోచ్ ఖానావాలా స్థాపించిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వినియోగదారుల నమ్మకాన్ని చూరగొని బ్యాంక్ కార్యకలాపాలను విస్తరించుకుంటూ పురోగాభివృద్ధి సాధించడంతో పాటు దేశ అభివృద్ధిలోనూ కీలక పాత్రను పోషిస్తుందన్నారు. వినియోగదారులు ఏమి కోరుకుంటున్నారో ఎప్పటికప్పుడు గుర్తించి అందుకు అనుగుణంగా ప్రతి ఉద్యోగి పారదర్శకత, బాధ్యతాయుత జవాబుదారితనంతో కూడిన సేవలను అందించాలని సూచించారు. ఇది బ్యాంక్ పురోగాభివృద్ధికి బాటలు వేయడమే కాకుండా ఉద్యోగులకు వ్యక్తిగత జీవితానికి ఎంతో ఉపయోగపడతాయని ఎం.వి.రావు తెలిపారు.

హైదరాబాద్ జోనల్ హెడ్ ధారాసింగ్ నాయక్ మాట్లాడుతూ జోనల్ పరిధిలో రూ.50 వేల కోట్ల లావాదేవీలను లక్ష్యాన్ని పెట్టుకున్నామని, ఈ గమ్యాన్ని అతిత్వరలో అందుకుంటామని విశ్వాసం





మాట్లాడుతున్న సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైర్డు ఎండి ఎం.వి.రావు, చిత్రంలో ధారాసింగ్‌నాయక్

వ్యక్తంచేశారు. బ్యాంక్ వ్యవస్థాపక వేడుకల్లో భాగంగా ఈనెల 15 నుంచి వివిధ సేవ కార్యక్రమాలు "గ్రో ఏ ప్లాంట్ సేవ్ ది ప్లానెట్" నినాదంతో నాగోల్ బండ్లగూడ సహాభావన టౌన్‌షిప్‌లో, జిఎస్ఐలో మొక్కలను నాటామని,నాగోల్‌లో స్టే ఫిట్ స్టే హెల్తీ వాక్తన్ నిర్వహించామని, స్వచ్ఛత అభియాన్ కార్యక్రమంలో భాగంగా గాంధీభవన్ హైస్కూల్‌లో స్వచ్ఛ భారత్, స్వస్థ్ భారత్ పేరుతో శ్రమదానం నిర్వహించామని, సేవాహి సంకల్ప్ అనే పేరుతో హయత్‌నగర్ హెల్ప్ ఫర్ గుడ్ అనాథ ఆశ్రమంలో సిఎస్ఆర్ ద్వారా ఫ్రిడ్జ్, రైస్ బాగ్స్, వాటర్ డిస్పెన్సర్‌లను దానం చేశామని, సైదాబాద్, ప్రిన్స్‌టాన్ హై స్కూల్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేశామని, హెల్త్ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ వినియోగదారుల తో పాటు పలువురు రిటైర్డ్ అధికారులను,ఉత్తమ ప్రతిభను కనబర్చిన అధికారులను ధారాసింగ్ ఘనంగా సన్మానించారు.

## వికలాంగ ఉపాధ్యయుడికి న్యాయం చేయాలి

**సైఫాబాద్, డిసెంబరు 21 ప్రభాతవార్త:** హైకోర్టు తీర్పు ప్రకారం ఇంక్రిమెంట్లు, ప్రమోషన్ కల్పించాలని ఒక వికలాంగ ఉపాధ్యాయుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అధికారులు పట్టించుకోకపోవడం వల్లే సిఎంఓలో, ఉన్నతాధికారులకు వినతిపత్రాలను అందజేయడం జరిగిందని ఆ వికాలాంగ ఉపాధ్యాయుడు సిఎంకు మొరపెట్టుకున్నారు. ఈ మేరకు ఆదివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆసిఫ్‌నగర్-1 మండలంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సెకెండ్ గ్రేడ్ టీచర్ (ఇంగ్లీష్)గా పనిచేస్తున్న బూర శ్రీనివాస్ మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తున్నానన్నారు. కాగా 2006,జూన్ 23వ తేదీన అధికారులు వ్యక్తిగత కక్షతో తనని సస్పెన్షన్ చేయడం జరిగిందని చెప్పారు. ఈ సస్పెన్షన్ 2007 అక్టోబరు 5వ తేదీ వరకు కొనసాగిందని తెలిపారు. ఈ 15 నెలల కాలాన్ని రెగ్యులరైజ్ చేస్తూ, మూడు ఇంక్రిమెంట్లు, పదోన్నతి కల్పించాలని ఈ ఏడాది జూలై 15వ తేదీన హైకోర్టు తీర్పు ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఆ నాటి నుంచి ఇంక్రిమెంట్లు, పదోన్నతి కల్పించాలని హైదరాబాద్ జిల్లా డిఇఓ, ఎంఇఓలకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. తన విషయంలో సిఎం జోక్యం చేసుకుని న్యాయంచేయాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## ఆకట్టుకున్న రోబోటిక్ ఎక్స్‌పో



"రోబోటిక్ ఎక్స్‌పో" లో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

**నార్సింగి, డిసెంబరు 21 ప్రభాతవార్త:** ప్రస్తుతం రోబోటిక్ టెక్నాలజీ శాస్త్ర, సాంకేతిక రంగాలలో కీలకంగా మారిందని ఎస్ఎంపి ఇంటర్‌నేషనల్ స్కూల్ ఛైర్మన్ పట్లోళ్ల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బండ్లగూడ జాగీర్ సర్కిల్ హైదర్షాకోట్‌లో ఉన్న ఎస్ఎంపి పాఠశాలలో "రోబోటిక్ ఎక్స్‌పో" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు రోబోలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. నేవి,ఆర్మీ,సిబిఐ, రక్షణ విభాగాలలో రోబోలను ఎలా వినియోగించవచ్చు, వాటి పనితీరు అంశాలపై విద్యార్థులు పలు ప్రయోగాలతో వివరించారు. ట్రాఫిక్ విభాగంలో స్పీడ్ కంట్రోల్, ప్రమాదాల నివావరణ, ట్రాఫిక్ రెగ్యులేషన్, వైద్యరంగంలో చిన్న,పెద్ద శస్త్ర చికిత్సలలో రోబోటిక్స్ టెక్నాలజీని ఉపయోగించే తీరును విద్యార్థులు ప్రదర్శించి ఉపాధ్యాయులు, ఆహుతులతో అభినందనలు అందుకున్నారు. అనంతరం చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సమీప భవిష్యత్తులో రోబోటిక్ విద్య అన్ని రంగాలలో కీలకంగా మారబోతుందన్నారు. విద్య,వైద్య,ఉద్యోగ,ఉపాధి,వాణిజ్య,వ్యవసాయ,కార్మిక రంగాలలో రోబోలు తమ పనితీరుతో ఆకట్టుకుంటాయన్నారు. తక్కువ సమయంలో, తక్కువ మందిని ఉపయోగించి ఎక్కువ పనిని రోబోలు ఎలా చేస్తాయో వంటి ప్రదర్శనలకు ఎక్కువ ప్రశంసలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జేసుదాసు, అకాడమిక్ డైరెక్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### త్వరలో డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తాం : కార్పొరేటర్

**నాచారం, డిసెంబరు 21 ప్రభాతవార్త :** చాలా రోజుల నుంచి భూగర్భ డ్రైనేజీ సమస్యతో బాధపడుతున్నామని బస్తీ వాసులు పలుమార్లు విన్నవించడంతో ఏప్రిల్ మాసంలో డ్రైనేజీ నిర్మాణం కోసం రూ.25 లక్షలను కార్పొరేటర్ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ద్వారా మంజూరు చేయించారు. టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకొని పైపులు తెప్పించే వరకు చాలా సమయం పట్టింది. కార్పొరేటర్ ప్రత్యేక చొరవ తీసుకొని పనులు ప్రారం భించేందుకు పైపులు తెప్పించారు. దీంతో విలేజి నిర్మాణ పనుల కొరకు రూ. 25 లక్షలు మంజూరు చేయించినందుకు కార్పొరేటర్‌కు బస్తీ వాసులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. రెండు మూడు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. అలాగే త్వరలోనే డ్రైనేజీ నిర్మాణము పూర్తి కాగానే సిమెంటు రోడ్లు కూడా వేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, సుజాత, రవి, మనోజ్, మల్లేష్, సుమిత్ర, సీలమ్మ, విజయ, దిలీప్, నజీర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరంలో బీపీ చెక్ చేయించుకుంటున్న అరెకపూడి గాంధీ

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కూకట్‌పల్లి, డిసెంబరు 21, ప్రభాతవార్త :** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని మాధవరం కాలనీలో ఆర్.ఎన్.సి హాస్పిటల్ సౌజన్యంతో, తేళ్ల హరికృష్ణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేర్లింగంపల్లి ఎమ్మెల్యే పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తేళ్ల హరికృష్ణ మాట్లాడుతూ రోజు వారి జీవనశైలిలో ప్రజలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, దీనిని నివారించేందుకు తమ వంతు కృషిగా తెల్ల హరికృష్ణ, దాసరి రాహుల్ ప్రదీప్ మిత్ర మండలి గత ఆరు నెలలుగా హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, వివేకానంద నగర్ కాలనీ డివిజన్లో పలుచోట్ల బ్లడ్ డొనేషన్, హై టెస్టింగ్ క్యాంప్, హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇది నాలుగో క్యాంప్ నిర్వహిస్తున్న వైద్య శిబిరమని పేర్కొన్నారు. శిబిరంలో బీపీ, షుగర్, థైరాయిడ్, జీఆర్‌బీఎస్, సీబీపీ, ఈసీజీ పరీక్షలతో పాటు డాక్టర్ కన్సల్టేషన్, ఉచిత మందులు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో సుమారు 150 మందికి పైగా కాలనీ వాసులు పాల్గొని వైద్య సేవలను ఉపయోగించుకున్నారని తెలియజేశారు.

## ఇండస్ట్రీస్ సొసైటీ సభ్యులకు స్థలాలు కేటాయించాలి

### - ముఖ్యమంత్రికి సొసైటీ సభ్యుల వినతి

**మలక్‌పేట్, డిసెంబరు 21 ప్రభాతవార్త :** ఐఎస్ సదన్ డివిజన్ పరిధి సింగరేణి కాలనీలోని ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ ఎంప్లాయిస్ హౌసింగ్ సొసైటీకి చెందిన భూమిని ప్రభుత్వం సొసైటీ సభ్యులకు అప్పగించి న్యాయం చేయాలని సొసైటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, కన్వీనర్ కెఎస్ఆర్.మూర్తి కోరారు. ఆదివారం సింగరేణి కాలనీలో సొసైటీ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపాటి ఉద్యోగాలు చేసుకుంటూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన తమ భూమిని తమకు కేటాయించడంలో సిఎం రేవంత్‌రెడ్డి చొరవ చూపాలని కోరారు. 1976.లో 247.మంది సభ్యులతో ఏర్పాటైన తమ సొసైటీ తరపున 1981.లో సింగరేణి కాలనీలోని ప్రభుత్వ భూమిని కొనుగోలు చేశామన్నారు. 1995.లో ప్రభుత్వం సొసైటీ సభ్యులకు నోటరైజ్డ్ డాక్యుమెంట్లు ఇచ్చిందని, 2009.లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 727.ప్రకారం సొసైటీలోని 247.మంది సభ్యులకు స్థలాన్ని రిజిస్ట్రేషన్ కూడా చేయించి ఇచ్చిందని వివరించారు. అయితే కాలక్రమేణ కొందరు ఇక్కడ గుడిసెలు వేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గుడిసె వాసులకు ప్రత్యామ్నాయం కల్పించి సొసైటీ స్థలంను సభ్యులకు అప్పగించాలని కోరారు. సమావేశంలో సొసైటి ప్రతినిధులు ఉదయ్‌చంద్, పుల్కారి శ్రీనివాస్, రామరావు, రమణ పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా అయ్యప్ప మహాపడిపూజ

**చాంద్రాయణగుట్ట, డిసెంబరు 21 ప్రభాతవార్త :** హరిహరపుత్ర అయ్యప్పస్వామి మహాపడి పూజ ఆదివారం చాంద్రాయణగుట్ట కేశవగిరిపై స్వయంభూ శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ఆవరణలో అత్యంత వైభంగా జరిగింది. కేశవగిరి శ్రీ అయ్యప్పస్వామి సన్నిధానం గురుస్వాములు సత్యనారాయణ, శేఖర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన పడిపూజలో అర్చకులు పరాంకుశం సుధీర్ కుమార్ ఆచార్యులచే ఉదయం ఐదున్నర గంటలకు గణపతి హోమం, 11.గంటలకు శ్రీఅయ్యప్ప స్వామి మహాపడి పూజను శాస్త్రోక్తంగా జరిపించారు. జడల రమేష్ ఆధ్వర్యంలో ఆలపించిన భక్తిగీతాలు, భజనలు ఆకట్టుకున్నాయి. సమీప బస్తీలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఆ శబరి గిరీషును పూజించి దర్శించుకున్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది. అంతకు ముందు వివిధ రకాల పుష్పాలతో తీర్చిదిద్దిన అయ్యప్పస్వామి విగ్రహాన్ని మంగళ వాయిద్యాలు, స్వాములు భజనలు, నృత్యాల మధ్య పుర వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే క్రీడలకు అధిక ప్రాధాన్యత

సికింద్రాబాద్, డిసెంబరు 21 ప్రభాతవార్త

**సికింద్రాబాద్, డిసెంబరు 21 ప్రభాతవార్త :** తెలంగాణలో క్రీడలు, క్రీడాకారుల అభ్యున్నతికి సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, సికింద్రాబాద్ కాంగ్రెస్ ఇంఛార్జీ ఆదం సంతోష్‌కుమార్ అన్నారు. చిలకలగూడ జీహెచ్ఎంసీ పార్కులో షటిల్ బాడ్మింటన్ కోర్టులను ఆయన ఆదివారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీని నగరానికి తీసుకువచ్చిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి క్రీడావసతులు, సౌకర్యాలను కల్పించేందుకు, వర్ధమాన క్రీడకారులను మరింతగా పోత్సహించేందుకు, కాంక్రిట్ జంగిల్‌గా మారిన నగరం లో క్రీడమైదానాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామి ఇచ్చారు. అనంతరం పలువురు క్రీడకారులు ఆదం సంతోష్‌కుమార్‌కు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జలంధర్‌రెడ్డి, అనీల్, శిల్పచారి, గుంటి కృష్ణ, వహిదుద్దీన్, జగదీశ్వరరావు, అమర్నాద్, రవి శంకర్, వెల్ఫేర్ సొసైటి ప్రతినిధులు బాలరాజు, అనీల్‌బెన్‌హర్, రఘునందన్, రాజీవ్, ఉమాకాంత్, చంద్రశేఖర్, ఎస్ఎన్ రెడ్డి, కిరణ్, శ్రీకాంత్, రాంబాబు, మున్నాబాయ్, రమాదేవి, మేరీ, నస్రీన్, సౌజన్య, ఉషాలతో పాటు పలువురు క్రీడకారులు, స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ధన్వంతరి సంస్థతో శర్మకు సంబంధం లేదు

**సైఫాబాద్, డిసెంబరు 21 ప్రభాతవార్త:** ధన్వంతరి సంస్థను బూచీగా చూపించి అమాయకులను మోసం చేసి వేలాది రూపాయలను ధన్వంతరి విక్టిమ్స్ ఫోరం అధ్యక్షుడు గిరప్రసాద్‌శర్మ దండుకున్నారని ధన్వంతరి ఇన్వెస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆరోపించింది. ధన్వంతరి ఇంటర్నెషనల్ ఫౌండేషన్‌కు ఫోరంకు ఏలాంటి సంబంధం లేదని, అసలు గిరిప్రసాద్‌శర్మ ధన్వంతరి సంస్థలో ఏలాంటి పెట్టుబడులు పెట్టలేదని అసోసియేషన్ ప్రతినిధులు రామకృష్ణ, ప్రసన్న, రాజేంద్రప్రసాద్‌శర్మ, చైతన్య, విజయ్ రాఘవ స్పష్టం చేశారు. ఈ మేరకు ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కానిస్టేబుల్‌గా రెండు సార్లు సస్పెండ్‌కు గురైన శర్మ జైలుకు వెళ్లివచ్చారని, ధన్వంతరి కేసు పెండింగ్‌లో ఉండగానే తుదితీర్పు వెలువడిందని బాధితులను నమ్మించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని ఆరోపించారు. సోమవారానికి హైకోర్టులో కేసు వాయిదా పడిందన్నారు. ధన్వంతరి ఆస్తులను బహిరంగంగా వేలం వేసి ఆ డబ్బును ఇన్వెస్టర్లకు పంచుతామన్న నిర్ణయాన్ని తాము ముక్తకంతంతో వ్యతిరేకిస్తున్నామని చెప్పారు.

## చట్టవిరుద్ధ కార్యకలాపాలపై దృష్టి పెట్టాలి: బజరంగ్‌సేనా

**గోషామహల్, డిసెంబరు 21ప్రభాతవార్త:** రాబోయే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ బజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్ రావుగుప్త డిమాండ్ చేశారు. సేనా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన శివారు ప్రాంతాలల్లో హుక్కాలాంజ్‌లు, రిస్టార్ట్‌లలో కఠినమైన తనిఖీలు నిర్వాహించాలని పోలీసులను కోరారు.పండుగల సీజన్‌లో మాదక ద్రవ్యాలు,గంజాయి,ఇతర మాదక ద్రవ్యాలపై, యువత వ్యసనం, పాశ్యాత్య సంస్కృతి ప్రభావం గురించి ఆందోళ వ్యక్తం చేశారు. త్రై కమీషనరేట్ల పరుధుల్లో రిసార్లు, పంబ్‌లు, పాంహౌజ్‌లపై ప్రత్యేక దృష్టి సారించి యువత చెడుమార్గం వైపు వెళ్లకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో సేనా ప్రతినిధులు రాఘవ, జగదీష్, మనోజ్ మోగిల్డి, సాయినాథ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయంలో శ్రీమద్భగవత్ గీత ఉచిత తరగతులు

**చార్మినార్, డిసెంబరు 21 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ ఉప్పుగూడలోని శ్రీ మంగళముఖి హనుమాన్ దేవాలయంలో ఆదివారం సంస్కార్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ మద్భగవత్ గీత ఉచిత తరగతులను నిర్వహించారు. స్వాధాయ పరివారం శ్రీ మాన్ గణపతి రవి కుమార్,గిరిజ,హరేకృష్ణ ఇస్కాన్ సంస్థల అధికారులు శ్రీ మాన్ శ్రీనివాస్ దాస్ ప్రభుజీ,శ్రీ మాన్ స్మిత చైతన్య దాస్ ప్రభుజీలు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆదివారం మొదటి రోజున పాతగనగరంలోని పలు ప్రాంతాలకు చెందిన వంద మంది బాల బాలికలకు శ్రీ మద్భగవత్ గీతశ్లోకాలను నేర్పించారు.గీతా సారాంశాన్ని బోధించిన రవి కుమార్,శ్రీనివాస్ దాస్ ప్రభుజీలను సంస్కార్ సేవా ఫౌండేషన్ చైర్మన్ ఆకుల శ్రీ రాములుతో పాటు ఫౌండేషన్ ప్రతినిధులు కలిసి శాలువ కప్పి సన్మానించారు. విద్యార్థులకు, భక్తులకు ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ ఆకుల శ్రీరాములు, ఫౌండేషన్ ప్రతినిధులు మామిడి నర్సింగరావు,ఆకుల ప్రభాకర్‌రావు, ఎం.నరసింహాదాస్, ఎ.రాజేశ్వర్, కె.వినయ్, కె.చంద్ర కుమార్, డి.ప్రభాకర్, మురళి, ఆకుల సాయి కుమార్, కె.శ్రీధర్‌రావు, ఆకుల శ్రద్ధ, కె.సుమన్ రేఖ,లక్ష్మణరావు పాల్గొన్నారు.

## డిడి కాలనీ నూతన కార్యవర్గం

**నార్సింగి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** కాలనీ అభ్యున్నతి కోసం అహర్నిషలు కష్టపడుతామని నూతన కమిటీ అధ్యక్షులు శశిధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కత్తి వీరేశంలు పేర్కొన్నారు.ఆదివారం బండ్లగూడ జాగీర్ సర్కిల్‌లోని దుర్గాదేవి కాలనీ(డిడికాలనీ) నూతన కార్యవర్గంను కాలనీ ప్రజలంతా కలిసి ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. నూతన కమిటీ అధ్యక్షులుగా శశిధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కత్తి వీరేశం, ఉపాధ్యక్షులుగా ఆమన్, సాయినాథ్(లల్లూ), సంయుక్త కార్యదర్శిగా సంతోష్‌రెడ్డి, కోశాధికారిగా శివ కుమార్, సలహాదారు కమిటీ చైర్మన్‌గా జమాల్‌రెడ్డి, జివికె, గోవర్ధన్‌సింగ్, రాంచంద్రయ్య, రమణారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ప్రణీత్‌రెడ్డి ఎంపికయ్యారు. నూతన కమిటీ సభ్యులకు మాజీ అధ్యక్షులు సుదర్శన్, కాలనీ పెద్దలు మల్లారెడ్డి, రాంరెడ్డి, పెంటయ్య, మాణిక్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కోటేశ్వర్‌రావ్, నర్సిహ్మారావ్, అమరేందర్, ప్రతాప్‌రెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శశిధర్‌రెడ్డి, వీరేశంలు మాట్లాడుతూ కాలనీలోని సమస్యలను ప్రజా ప్రతినిధులు, అధికారులకు తెలిపి వేగంగా పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు. మాపై విశ్వాసం ఉంచి, మాకు ఈ బాధ్యతలు అప్పగించిన కాలనీ పెద్దలందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

*హైదరాబాద్, డిసెంబరు 21 ప్రభాతవార్త :* ప్రపంచంలోని క్రైస్తవులు గొప్పగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శనివారం రాత్రి బన్సీలాల్ పేట డివిజన్ లోని న్యూ బోయగూడలోగల సెయింట్ ఫిలోమిన చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్‌చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, పాదర్ ప్రతాప్, పాదర్ చాల్స్, పాదర్ ఉదయ్‌భాస్కర్, పాదర్ క్రాంతి, పాదర్ జరం, జయరాజ్, బాబా, బన్సీ లాల్ పేట డివిజన్ నేతలు కుమార్ యాదవ్, రాజు, శివ పాల్గొన్నారు.

# ప్రగతి నగర్ జీవనాడి అంబీర్ చెరువుకు పొంచి ఉన్న ముప్పు

నిజాంపేట్, డిసెంబర్ 21, ప్రభాతవార్త

ప్రగతినగర్ అంబీర్ చెరువు పర్యావరణ పరిరక్షణ లో భాగంగా, అంబీర్ చెరువును పెరుగుతున్న కాలుష్యం, అక్రమ వ్యర్థాల నుండి కాపాడటానికి "ఫర్ ఏ బెటర్ సొసైటీ బృందం అంబీర్ చెరువు రక్షణ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టింది. చెరువులోకి, పరిసర ప్రాంతాల్లో మాంసాహార వ్యర్థాలు, గృహ వ్యర్థాలు, వైద్య వ్యర్థాలను విచ్చలవిడిగా పారవేయడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు. ఇది పర్యావరణానికే కాకుండా ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పుగా పరిణమిస్తోందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బృంద సభ్యులు మాట్లాడుతూ అంబీర్ చెరువు సమీపంలోని పలు రోడ్డు పక్కన ఉన్న మాంసాహార విక్రయశాలలు, వీధి వ్యాపారులు వ్యర్థాలను నీటిలో వేయడమే కాకుండా, థర్మాకోల్ బాక్సులను తగులబెడుతున్నారని తెలిపారు. దీనివల్ల విడుదలయ్యే విషపూరిత పొగ పీల్చడం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు, తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారని వారు గుర్తు చేశారు. మరోవైపు, చెరువు పక్కన ఉన్న రహదారి చాలా ఇరుకుగా మారిందని, రోడ్డులో దాదాపు సగం భాగాన్ని అక్రమ స్టాళ్లు, వినియోగదారుల వాహనాల పార్కింగ్ ఆక్రమించేశాయని సామాజిక కార్యకర్తలు ఎత్తిచూపారు. దీనివల్ల నిత్యం తీవ్ర ట్రాఫిక్





నిరసన తెలుపుతున్న సభ్యులు

జామ్ ఏర్పడి వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలపై హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్‌కి 'ఫర్ ఏ బెటర్ సొసైటీ' బృందం అధికారికంగా విజ్ఞప్తి చేసింది. పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్న వారిపై, ప్రజారోగ్యానికి హాని చేస్తున్న వారిపై, ట్రాఫిక్ ఆటంకాలకు కారణమవుతున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అంబీర్ చెరువును రక్షించడం అంటే కేవలం ఒక చెరువును కాపాడటం మాత్రమే కాదని, ప్రకృతిని రక్షించడం, ప్రజారోగ్యాన్ని కాపాడటం, పౌర క్రమశిక్షణను నెలకొల్పడమని వారు నొక్కి చెప్పారు. మరింత విధ్వంసం జరగకముందే అధికారులు నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్‌చేశారు.

ఈ కార్యక్రమంలో శివసుబ్రమణ్యం, హారిక, సాగర్ రెడ్డి, భారతి, ఆశిష్, చీరంజీవి, శివకాంత్, ఉప్పు శిల్ప, కిషోర్, బెల్లం శ్రీనివాస్, సాయి కుమార్, గణేష్, వైఎఫ్ఎస్ సభ్యులు, లైఫ్ ఫౌండేషన్ బృందం, నివాసితులు, కాలనీ సంఘాలు పాల్గొన్నారు.

### నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**బోడుప్పల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** బొమ్మక్ శంకరయ్య కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం నూతన సంవత్సర 2026 క్యాలెండర్‌ను కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్ బోడుప్పల్ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ పోగుల నర్సింహారెడ్డి, బ్యాంక్ మాజీ డైరెక్టర్ బొమ్మక్ విశ్వనాథ్, మాజీ కార్పొరేటర్ కళ్యాణ్ కుమార్, బొమ్మక్ చరణ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ మాజీ వార్డు సభ్యులు, టీడీపీ పార్టీ అధ్యక్షులుగా బొమ్మక్ నర్సింగ్ రావు ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, బోడుప్పల్ అభివృద్ధిలో పాలుపంచుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మరాటి మల్లేష్, పడతం లోకేష్, జానీ యాదవ్, బుంగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The general public is hereby informed that my client **Sri Ashish Agarwal** son of Sri Jai Shiv Agarwal R/o Malakpet, Hyd-36 is intending to purchase (1) Plot No. 362 admeasuring 605 Sq.Yards and (2) Plot No.362 (Eastern Part) admeasuring 605 Sq.Yards. **total admeasuring 1210 Sq.Yards, in Sy.Nos.68,78, 80 to 87, situated at Gagan Pahad Village under Rajendra Nagar G.H.M.C. Circle, Ranga Reddy District** from the owners (1) **Smt. Deepa** Gupta W/o Sri Vimalesh Gupta, Rio Attapur, Hyd-48 and (2) **Smt. Deepa Mittal** W/o Sri Pradeep Mittal, **Sri Rohit** Mittal S/o Sri Satya Prakash Mittal & others respectively, R/o Habsiguda, Hyd-07 and substantial token amount has been paid to the concerned Owners respectively. If any person(s) have any right, interest or claim over the said property may contact the undersigned within (07) days with relevant original documents from the date of publication of this notice, failing which my client will get the sale deed executed and thereafter objection(s), if any received will not be entertained and deemed to have been waived.

**Sd/- Dhirendra Singh**
**Advocate**
H.No.14-1-367/1, Aghapura,
Hyd-01. **Ph: 9490932931**

